




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 01, ఫిబ్రవరి 2026


## సిపిఐ తో పొత్తుకు గండి కొట్టింది
# కాంగ్రెస్ నేతలేనా..?



2 లో..

- బిఆర్ఎస్ తో సిపిఐ కి పొత్తు కుదిరిందా!
- కొత్తగూడెం కార్పొరేషన్ లో కాంగ్రెస్ తో సిపిఐ కి పొత్తు లేనట్లేనా!.
- పొత్తులుంటాయంటూనే ఎవరికివారు నామినేషన్లు దాఖలు
- ఇంకా రెండు రోజులు సమయం ఉంది కదా అంటూనే... కొత్తగూడెం కార్పొరేషన్ లో 806 మంది నామినేషన్ దాఖలు.

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏకైక కార్పొరేషన్ కు జరుగునున్న ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తులైనట్లుగానే ప్రచారం జరుగుతుంది. ఈ పొత్తులకు కాంగ్రెస్ పార్టీ నేతలే గండి కొట్టారు అన్న ప్రచారం విస్తృతస్థాయిలో జరుగుతుంది. గత మూడు రోజులుగా ఉభయ పార్టీల నాయకులు ఎడతెరిపి లేకుండా చర్చలు జరిపినప్పటికీ కొలిక్కి రాకపోవడంతో ఆ రెండు పార్టీల నుంచి ఎన్నికల బరిలో దిగనున్న ఆశావాకులు ఒకవైపు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, మరువైపు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది.

## మహిళలపై లైంగిక వేధింపుల ను
# అరికట్టాలి

– అంతర్గత ఫిర్యాదు కమిటీలను ఏర్పాటు చేయాలి
– జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా



4 లో..

## చిన్న నిర్లక్ష్యం
# పెద్ద ప్రమాదం

2 లో..

- రోడ్డు భద్రత నామమాత్రమేన.
- రోడ్డు భద్రతను పూర్తిగా విస్మరించిన అధికారులు.
- విద్యార్థులకు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారుల్లో ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అధికారులూ అదే రోడ్డు భద్రతను పూర్తిగా విస్మరించిన ఘటన సత్తుపల్లి లో చోటు చేసుకుంది.జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా సత్తుపల్లి రింగ్ సెంటర్ వద్ద మోటార్ వెహికిల్ శాఖ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. అనంతరం వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.

## ప్రత్యర్థులవి సొల్లు కబుర్లు...
# మావి చేతల పనులు!



2 లో..

- పదేళ్ల దొరల పాలనలో పేదలకు ఒరిగింది శూన్యం
- కమిషన్ల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం ఏమైందో చూడండి
- ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ పై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

**ఖమ్మం, జనవరి 31 ( సూర్య బ్యూరో ):** ఏదులాపురం మున్సిపాలిటీ : “ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి ‘సొల్లు కబుర్లు’ చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?“ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.

# ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు'.. మావి చేతల పనులు!







అకౌంట్లు నింపుకోవడమే గత పాలకుల ధ్యేయం ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

**- చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం**

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, ₹500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**ఏదులాపురానికి కొత్త హంగులు**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# సిపిఐ తో పొత్తుకు గండి కొట్టింది కాంగ్రెస్ నేతలేనా!?

కాగా సీపీఐతో కాంగ్రెస్ పార్టీ పొత్తు ఉంటుందని రెండు పార్టీల నాయకులు ఒకవైపు ప్రచారం చేస్తూనే ఉన్నారు. ఈ విషయంపై మరోవైపు అగ్ర నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా పొత్తు అవసరమా అంటూ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. పొత్తు ఉందని ముందు నుంచి అనుకుంటున్నప్పటికీ సిపిఐ పార్టీ నాయకులు మధిర, ఏదులాపురం మున్సిపాలిటీలో నామినేషన్లు వేశారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పుత్తులు అంటూనే నామినేషన్ వేయటం ఏంటి అని ప్రశ్నిస్తూనే ఉన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 2008 నామినేషన్ దాఖలు కాగా సిపిఐ నుంచి 103 నామినేషన్ దాఖలు అయ్యాయి. అంతేగాక బిఆర్ఎస్ పార్టీ తరపున 197 నామినేషన్ దాఖలు కాగా బిజెపి పార్టీ తరఫున 87 నామినేషన్లు దాఖలు అయ్యాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా భారీ ఎత్తున నామినేషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. తొలి నుంచి సిపిఐ కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తులు ఉంటాయని అనుకుంటున్నప్పటికీ ఉభయ పార్టీలకు చెందిన ఆశావాకులు భారీ ఎత్తున నామినేషన్ దాఖలు చేయడంతో ఆ పార్టీల నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఫిబ్రవరి 3 వ తేదీన నామినేషన్లు ఉపసంహరణల నాటికి బిఫారాల అందిస్తామంటూ ఆ రెండు పార్టీల నాయకులు తమ తమ అభ్యర్థులకు చెబుతూనే ఉన్నారు. ఈ క్రమంలో రాష్ట్రానికి సంబంధించిన ఒక మంత్రి కొత్తగూడెం కార్పొరేషన్ లో పొత్తులు ఏమిటని ఆయనను కలిసిన ముఖ్య నాయకులతో వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఖమ్మంలోని ఒకరిద్దరు పత్రిక ప్రతినిధులతో సదరు మంత్రి మాట్లాడుతూ ఇదే రకమైన వ్యాఖ్యలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇది ఇలా ఉండగా కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు ఉంటుందా లేదా అనేది ఇంకా స్పష్టత రాలేదని తెలుస్తోంది. ఏది ఏమైనా కొత్తగూడెం కార్పొరేషన్ లో పొత్తులు విషయం పై కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులను అంతగా సముఖత వ్యక్తం చేయడం లేదని తెలుస్తోంది. ఈ పొత్తుల విషయంపై భవిష్యత్తులో కొలిక్కు వచ్చెనా? లేదా? అనేది వేచి చూడాల్సిందే.

# మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకు స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
మున్సిపల్ ఎన్నికల సమాయత్తం కొరకు జిల్లాకు విచ్చేసిన మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి మంత్రి కొండా సురేఖ కు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ ,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రంగా జనార్ధన్, డాక్టర్ మురళీకృష్ణ , ముల్లపాటి సీతారాములు, కిలారి అనిల్ కుమార్, పంది రాజు గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# చిన్న నిర్లక్ష్యం ... పెద్ద ప్రమాదం.



ఈ క్రమంలో రహదారిపై ఇరు వైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ క్రమంలో కార్యక్రమం ముగిసిన వెంటనే ట్రాఫిక్‌ను సక్రమంగా నియంత్రించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అధికారుల కళ్ల ఎదుటే ఓ లారీ, స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదానికి గురైన వృద్ధుడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఇదే రింగ్ సెంటర్లో గత నాలుగు రోజుల క్రితం ఒక వృద్ధ వ్యక్తి అందరు చూస్తుండగానే లారీ కింద పడి మృతిచెందిన సంఘటన చోటు చేసుకున్నది . అట్టి ప్రాంతంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అదే సమయంలో ట్రాఫిక్ నియంత్రణలో విఫలమవడంపై ఇదే ప్రమాదం విద్యార్థులకు జరిగితే వారి తల్లిదండ్రులకు సమాధానం చెప్పేది పాఠశాల యాజమాన్యాల.... లేక ర్యాలీలకు ఆహ్వానించిన అధికారుల ... ఎవరు సమాధానం చెప్పాలని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
రోడ్డు భద్రత వారోత్సవాలు కేవలం ఫోటోలు, కార్యక్రమాలకే పరిమితమా..? ప్రైవేటు పాఠశాల యాజమాన్యం అధికారుల మెప్పు పొందుట కొరకు అత్యుత్సాహంతో పాఠశాలలో ఉండాల్సిన పిల్లల ను రోడ్లపై ర్యాలీల పేర్లతో పిల్లలను ఎందుకు తీసుకువస్తున్నారన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.
ఇకనైనా తగిన జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుంది అని ప్రజలు కోరుకుంటున్నారు.







సూర్య
www.suryaa.com
ఆదివారం 01, ఫిబ్రవరి 2026

# గ్రామ సభకు సంబంధిత శాఖ అధికారులు హాజరవ్వాలి : సర్పంచ్ లాకావత్ లక్ష్మి






అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–గ్రామ సభకు పంచాయతీ పరిధిలోని అధికారులందరూ సకాలంలో హాజరవ్వాలని సర్పంచ్ లాకావత్ లక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్ గ్రామసభ ఏర్పాటు చేశారు. పలు శాఖల అధికారులు హాజరుకావకపోవడంతో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి హాజరయ్యేలా కార్యదర్శి చేశారు. ఆయన పంచాయతీ అభివృద్ధి పనులు , నిధుల వినియోగం, నివేదికను ప్రజలకు వివరించారు. ఫిబ్రవరి మార్చి నెలలో గ్రామంలో శివరాత్రి ఉత్సవాలు, బాలాజీ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, ఉత్సవాలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత పాలకవర్గం గ్రామసభలు ఎలా నిర్వహించారానేది తనకి అనవసరమని, ప్రస్తుతం ప్రతి గ్రామ సభకు సంబంధిత శాఖ గ్రామా అధికారులు హాజర అవ్వాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు తప్పనిసరిగా ఉండాలని కోరారు. గ్రామ సభకు అధికారులు హాజరు కాకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారగాని అశోక్, వార్డు సభ్యులు పానుగంటి రాఘవులు, భూక్యా బాలు, కుమారి, షాజహాన్, సూర్యం, పలు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఉపాధ్యాయుడు పదవి విరమణ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–ఉపాధ్యాయ వృత్తిలో మూడు దశాబ్దాలకు పైగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ పాఠశాలలలో అనేకమంది విద్యార్థినీ ,విద్యార్థులకు క్రమశిక్షణతో,బాధ్యతలతో కూడిన విద్యాబుద్ధులు నేర్పి, భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది,అనేకమందిని ప్రయోజకుల్ని చేసిన గొప్ప ఉన్నత భావాలు గల ఉపాధ్యాయుడు సుందరయ్య అలియాస్ సుందర్ పదవి విరమణ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ టేకులపల్లి మండల శాఖ, జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం సన్మానించినట్లు తెలిపారు. ఎంపిపిఎస్ .లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ రామరాజు అధ్యక్షతన ,జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ,ప్రగతిశీల భావాలు,జానపద కళా నైపుణ్యం,సంగీత నైపుణ్యం కలిగి అనేకమంది విద్యార్థినీ, విద్యార్థులకు సులభంగా,సరళంగా పాఠ్యాంశాలు అర్థమయ్యేటట్లు బోధించి,బోధనేతర విషయాలలో విద్యార్థులకు చక్కటి శిక్షణలు ఇచ్చి, అనేకమందిని ప్రయోజకుల్ని చేసి ,వారందరి హృదయాలను గెలుచుకున్న ఆదర్శ ఉపాధ్యాయుడు సుందర్ అని కొనియాడారు. కళాకారునిగా ఉపాధ్యాయ లోకంలో మన్ననలు పొందారన్నారు. టిపిటిఎఫ్ జిల్లా సాంస్కృతిక విభాగానికి కన్వీనర్ గా పనిచేస్తూ, సంఘంలో ఉపాధ్యాయులకు అనేక సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పూనెం సమ్మయ్య,జిల్లా కౌన్సిలర్ వాసం భాస్కరరావు,మండల ఉపాధ్యక్షులు పూనెం నాగేశ్వరరావు,మండల నాయకులు జి.రాంబాబు, ఉపాధ్యాయులు, శంకర్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ం

# అటవీ ప్రాంతంలోని ఆపరేషన్ ఏరియాలను సందర్శించిన ఎఫ్ డివో



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )–ఆళ్లపల్లి మండల కేంద్రంలోని కిన్నెరసాని డివిజన్ రేగళ్ల రేంజ్ పరిధిలోని పడిగాపురం, రేగళ్ల సెక్షన్ పరిధిలో గల అటవీ ప్రాంతములను శనివారం ఎఫ్ డివో వి. బాబు, రేగళ్ల రేంజర్ జస్వంత్ ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. 2026 సంవత్సరం గాను సంబంధించిన అడ్వాన్స్ ఆపరేషన్ ఏరియాలను తనిఖీ చేశారు. తదనంతరం వేసవిలోని అటవీ జంతువులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సదుపాయాల కొరకు, నీటి కుంటలు, సోలార్ బోర్వెల్స్ కొరకు సైట్ సెలక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్, బీట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు బరిలో ఇద్దరు సిపిఎం మహిళా అభ్యర్థులు



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)–ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికలలో ఇద్దరు సిపిఎం పార్టీ అభ్యర్థులు పరిధిలో నిలిచారు. 16 వ వార్డు అభ్యర్థి ఆసాల సుజాత, 24వ వార్డు అభ్యర్థి మన్యం మమత ను సీపీఎం పార్టీ అభ్యర్థులు గా పోటీలో నిలిపామని పార్టీ జిల్లా నాయకులు, మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నామని, పాలక వర్గం లో తమ పార్టీ అభ్యర్థులు లేకపోయిన మున్సిపాలిటీ నీటి పన్నులు 50 నుండి 200 వందలకు పెంచినపుడు మున్సిపల్ కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో వారం రోజులు నిరవధిక దీక్షలు చేసిన ఫలితంగా 50 రూపాయలు నీటి పన్నులు తగ్గించుకున్న ఘనత, ట్రేడ్ లైసెన్సు ఫీజులు పెంచిన సందర్భం లో సగానికి తగ్గించే విదంగాన పార్టీ పోరాడింది. వినోభా కాలని,14వ నంబర్ బస్తీ ఇతర వార్డులలో రోడ్డు సమస్యలు, త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం సీపిఎం పోరాటాలు చేసి సమస్యలు పరిష్కారం చేసుకున్నామని పార్టీ నుండి కౌన్సిలర్ లను గెలిపిస్తే పట్టణ అభివృద్ధికి మున్సిపాల్టీ లో ,బయట పార్టీ పోరాడి పట్టణ అభివృద్ధికి పాటు పడతామని , పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించమని విజ్ఞప్తి చేశారు. 1986లో సిపిఎం పార్టీ చైర్మన్ గా వినయ్ కుమార్ పట్టణ అభివృద్ధికి, నీతి నిజాయితీగా పాలన చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు, మునిగంటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అవసరాలకు గ్రావెల్ తోలకాలకు అనుమతివ్వండి

**– ఎంపీడీఓ అజయ్ ను కోరిన నర్సాపురం సర్పంచ్ లక్ష్మి కుమారి**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో అంతర్గత రోడ్లు,గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ అవసరాలకు మట్టి తొలకాలకు అనుమతులు ఇవ్వాలని గ్రామ సర్పంచ్ సంగం లక్ష్మి కుమారి మండల ఎంపీడీఓ పురేటి అజయ్ కు వినతిపత్రం అందించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ను కలసి గ్రామంలో గ్రావెల్ అవసరాన్ని వివరించారు. సర్పంచ్ లక్ష్మికుమారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అధిక వర్షాలతో గ్రామంలోని అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని,రోడ్లు గుంతలు పడి ప్రజలు,వాహనాలు నడిచే పరిస్థితి లేదని తెలిపారు. నర్సాపురం కాలనీ లోని విధుల్లో ఈ మధ్య కాలంలో రోడ్లపై నీరు నిలిచి బురదమయమై స్థానికులు ఇబ్బంది పడిన విషయాన్ని సర్పంచ్ లక్ష్మి కుమారి ఎంపీడీఓ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ అవసరాన్ని గుర్తించి రోడ్ల మరమత్తుల కొరకు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి నుండి గ్రావెల్ తోలకాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారి అజయ్ కు వినతి పత్రం అందచేసారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన ఎంపీడీఓ సమస్యను మండల తహశీల్దార్ కు తెలిపి అనుమతులు మంజురైయ్యే విధంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హారిక,గ్రామస్తులు లేళ్ల అప్పిరెడ్డి,రామిరెడ్డి,సంగం చిన్న నాగరాజు,వెలగా తిరపతిరావు,పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాది ఆనంద్ వ్రాసిన 96 నామినేషన్లు ఆమోదం

ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు ప్రముఖ న్యాయవాది, మాజీ బార్ అధ్యక్షులు దంతాల ఆనంద్ శుక్రవారం నాడు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే 96 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను వ్రాయగా అందులో ఏ ఒక్కటి కూడా తిరస్కరణకు గురికాకుండా ఆమోదింపబడ్డాయి. నామినేషన్ వేసిన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రం ఆమోదించడంతో న్యాయవాది ఆనంద్ ను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. గత శాసనసభ ఎన్నికల్లో కూడా ఆనంద్ రాసిన నామినేషన్ పత్రాలు ఏ ఒక్కటి కూడా తిరస్కరించబడక పోవడంతో ఆయన చేతివ్రతనే అనేకమంది కోరుకుంటున్నారు.



# సమ్మక్క- సారాలమ్మను దర్శించుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్ )– వన దేవతలు సమ్మక్క సారలమ్మలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు దర్శించుకున్నారు. సుజాతనగర్ మండలం గరీబ్ పేట గద్దె పై కొలువుతీరిన అమ్మవార్లకు అయన మొక్కలను చెల్లించుకున్నారు. మొదట సమ్మక్క అమ్మ వారిని దర్శించుకుని అనంతరం సారలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద రాజును దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు సాదారంగా ఆహ్వానం పలికి పట్టు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మవార్ల దీవెనలు తెలంగాణ ప్రజలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మీద ఉండాలని కోరారు. కోరిన కోరికలు తీరుస్తూ, ప్రజల కష్టాలను నెరవేరుస్తున్న గిరిజన ఆదివాసి దైవం సమ్మక్క సారక్క అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా సమ్మక్క సారలమ్మ జాతరాలను ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలకు రాకుండా చేపడుతున్న కొండలరావు బృందాన్ని అభినందించారు.



# యువత క్రీడల్లో ప్రతిభ ద్వారా ఉన్నత స్థాయికి వెళ్ళవచ్చు

- ఆటల ద్వారా శరీరక, మానసిక దృఢత్వం పెరుగుతుంది
- సిఎం కప్ ఆటల పోటీల ముగింపులో:ఎంపీడీఓ అజయ్







జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సిఎం కప్ ఆటల పోటీలు శనివారంతొ పూర్తయ్యాయి.శనివారం జరిగిన ఆటల పోటీలను తిలకించేందుకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పురేటి అజయ్,జూలూరుపాడు మండల తాహాశీల్దార్ తూమాటి శ్రీనివాస్,జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీలక్ష్మి,మండల విద్యాశాఖ అధికారి బి జుంకీలాల్ తిలకించారు.మండలంలో జరిగిన సిఎం కప్ ఆటల పోటీలు జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీనరసయ్య పర్యవేక్షణలో జరిగాయి.మండల పరిధిలోని గ్రామాల్లో 18 ఏళ్లు పైబడిన యువతి యువకులకు సీనియర్ కబడ్డీ,కోకో,వాలీబాల్ పోటీలు నిర్వహించారు.జూనియర్ విభాగంలో 18 ఏళ్ల లోపు విద్యార్థులకు కోకో,కబడ్డీ,వాలీబాల్ ఆటలను నిర్వహించారు.క్రీడల్లో యువతి యువకులు ఆసక్తిగా పాల్గొన్నారు.యువతి యువకుల ఉత్సాహపరిచేందుకు అధికారులు వారితో ఆటల పోటీల్లో పాల్గొని అనందాన్ని పంచారు.పోటీలు నిర్వహించిన అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు.కబడ్డీ పురుషుల విభాగంలో ప్రథమ స్థానం పాపకొల్లు క్లస్టర్,కోకో,వాలీబాల్ జూలూరుపాడు క్లస్టర్ విజేతలుగా నిలిచారు.మహిళ విభాగంలో జూలూరుపాడు క్లస్టర్ కబ్బడి, కోకో,పాపకొల్లు క్లస్టర్ వాలీబాల్ లో విజేతలుగా నిలిచారు.అండర్ 18 బాలుర విభాగంలొ జూలూరుపాడు క్లస్టర్ కోకో,వాలీబాల్ పాపకొల్లు క్లస్టర్ విజేతలుగా నిలిచారు.అండర్ 18 బాలికల విభాగంలో కబడ్డీ,కోకో వాలీబాల్ జూలూరుపాడు క్లస్టర్ విజేతలుగా నిలిచారు.అండర్ 18 బాలబాలికలకు మండల స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి,జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి లో నిర్వహించబడతాయని లక్ష్మి నరసయ్య తెలిపారు.సిఎం కప్ ఆటల పోటీలను ఉద్దేశించి ఎంపీడీఓ అజయ్ మాట్లాడుతూ విద్యార్థులు యువత ఆటల పోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు.పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా జాతీయస్థాయిలో ఉన్నత స్థాయికి వెళ్ళవచ్చని తద్వారా గొప్ప గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.ఆటల్లో గెలుపోటములు సహజమని,ఆటలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే విధంగా ఉండాలని తెలిపారు. పాటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పాఠశాలల పిఈడి లు బి అరుణ కుమారి,బి నాగమణి,సిహెచ్ యుగేందర్,ఆర్ కనకమ్మ, జి నాగేశ్వరావు,పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక వేధింపుల ను అరికట్టాలి

- అంతర్గత ఫిర్యాదు కమిటీలను ఏర్పాటు చేయాలి
- జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వం , ప్రైవేటు రంగాలకు చెందిన సంస్థలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం–2013 ప్రకారం తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటి ఏర్పాట్లు చేయవలసింధిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా సూచించారు. షి బాక్స్ పోర్టల్ వెబ్ సైట్ ఏర్పాటు చేయని లేదా ఐ సి సి వివరాలు పోర్టల్ లో నమోదు చేయని సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు సంస్థలు , వ్యాపార సంస్థలు , పరిశ్రమలు వెంటనే అంతర్గత ఫిర్యాదు కమిటినీ ఏర్పాట్లు చేసి పూర్తి వివరాలు షీ బాక్స్ పోర్టల్ లొ నమోదు చేయాలని కోరారు. అంతర్గత ఫిర్యాదు కమిటీ సభ్యుల వివరాలు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయం లో అందించాలని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను , విద్యా సంస్థల యాజమాన్యాలకు తెలియజేశారు.కమిటీ సభ్యులు అధ్యక్షురాలు సీనియర్ మహిళా ఉద్యోగి గా ఉండాలి .కనీసం ఇద్దరు సభ్యులు -- మహిళా హక్కులు , సామాజిక సేవలపై అవగాహన ఉన్న ఉద్యోగులుగా ఉండేవిధంగా చూసుకోవాలి .బాహ్య సభ్యుడు -- ఎన్‌జీఓ మహిళా సమస్యలపై అనుభవం ఉన్న వ్యక్తి గా , కమిటీలో కనీసం యాభై శాతం మహిళలు ఉండాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .

## శ్రీ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న ఆర్యవైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు

లక్ష్మీదేవి పల్లి సూర్య,( మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రం పంచాయతీ ఆఫీస్ దగ్గర ఉన్న

శ్రీ సమ్మక్క– సారలమ్మల గద్దెలను ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు,వసుంధర షాపింగ్ మాల్ అధినేత తాటిపల్లి శంకర్ బాబు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తాటిపల్లి రాజేశ్వరి దంపతులు శనివారం దర్శించుకున్నారు. అమ్మవార్లకు ఎత్తు బంగారం మొక్కులు చెల్లించుకున్నారు. అమెరికాలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ ద్వారా అమ్మవార్ల దర్శనం కల్పించారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన లక్ష్మీదేవిపల్లి లోని శ్రీ సమ్మక్క– సారలమ్మ ల గద్దెలను దర్శించుకోవటం, పూజలు చేయడం అమ్మవారి కృపకు పాత్రులు కావటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా వారు చెప్పారు.జాతర కార్య నిర్వాహకులు గుడిపూడి ఆదిలక్ష్మి, కాంతమ్మ, రమాదేవిలు వారికి స్వాగతం పలికి,ఆదివాసీల సాంప్రదాయ రీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# 58 మంది బాలకార్మికులకు విముక్తి - ఎస్పీ రోహిత్ రాజు




కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )– బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్–శ×× లో భాగంగా జనవరి ఒకటవ తేదీ నుండి 31 వ తేదీ వరకు వరకు జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో వివిధ పరిశ్రమలు,వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు బృందాలుగా ఏర్పడి ఈ దాడులను నిర్వహించినట్లు ,నెల రోజుల పాటు జరిగిన ఈ దాడులలో భాగంగా మొత్తం 58 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని పేర్కొన్నారు .ఇందులో 09 మంది బాలికలు ఉండగా 49 మంది బాలురు ఉన్నారు.ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన 04 బాలికలు, 27 మంది బాలురలను గుర్తించినట్లు తెలిపారు.బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు.జిల్లాలో మొత్తం 36 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కు గానీ 1098 కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ స్మైల్ నకు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి నోడల్ అధికారిగా వ్యవహరించారు.ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన షీటీం ఇన్స్పెక్టర్ రాము,ఆరెఎస్సై రమాదేవి,ఎస్సైలు విజయ,సతీష్, శ్రావణ్, రాఘవయ్య, సమ్మిరెడ్డి,లక్ష్మణ్,ఏఎస్సై నాగయ్య,పీసీలు మల్లికాంబ,రాంబాబులను ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇల్లందులో ఒక నామినేషన్ తిరస్కృతి

ఇల్లందు సూర్య ఆర్సి ( మేజర్ న్యూస్) – శుక్రవారం నాడు ఇల్లందు మున్సిపాలిటీ కి జరిగిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఒక నామినేషన్ నామినేషన్ స్థిరస్కృతికి గురిఅయింది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డుల్లో మొత్తం 319 నామినేషన్లు వేయగా స్క్రూట్నీ అనంతరం 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పత్తి స్వప్న రెండవ నామినేషన్ తిరస్కరణకు గురి అయింది.

# పనికి ఆహార పథకం పనులను మొదలుపెట్టిన

# పాత కమాలాపురం సర్పంచ్ బాబురావు,ఉప సర్పంచ్ స్వాతి..

**-వ్యవసాయ రైతు కూలీలకు పనులు లేక విల విలలాతూన్నారు..**

**- రైతు వ్యవసాయ పంటలు లేక వీళ్లకు పని లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కార్మికులు.**





సింగరేణిటకారేపల్లి జనవరి 31ఊసింగరేణి మండలంలోని రైతు వ్యవసాయ పంటలు లేక కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కార్మికులు.పాత కమలాపురం గ్రామపంచాయతీ లోని బోటి తండా గ్రామంలో ఉపాధి పనులు లను పరిశీలన చేసిన సర్పంచ్ తేజవత్ బాబురావు ఉప సర్పంచ్ స్వాతి గ్రామంలోని ప్రతి కూలికి ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు.రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని రైతులు కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉప సర్పంచ్ బానోత్ స్వాతి మాట్లాడుతూ..ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి వ్యవసాయ కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న కూలీలందరూ అధిక మొత్తంలో చెరువు పనిలో పాల్గొని ప్రభుత్వం కొలతల ప్రకారం పనిచేసినట్లైతే అధిక మొత్తంలో కూలి పొందుతారని గ్రామంలో కూలీలందరూ 100 రోజుల పని దినాలు వినియోగించు కోవాలని అలాగే కూలి ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు ఈ కార్యక్రమంలో తేజవా శ్రీనివాస్ కొర్ర నాగేశ్వరరావు బాదావత్ లక్ష్మణ్ మాజీ ఉపసర్పంచ్ సపవట్ రమేష్ మీట్య కిరణ్ మంగ్యా ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే పరితపించే నాయకుడు కష్టారెడ్డి..

**-కృష్ణా రెడ్డి సంస్మరణ సభలో,సీపీఎం,బీఆరఎస్ నేతలు**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 31ఊసిగరేణి మండలం గాదపాడు గ్రామానికి చెందిన దాచేపల్లి కృష్ణారెడ్డి మరణించిన సంగతి మండల ప్రజలకు తెలిసి కన్నీటి పర్యావంతం అయ్యారు.ప్రజల కోసం పరితపించే నాయుడు దాచేపల్లి కష్టారెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,బీఆరఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు అన్నారు.సింగరేణి మండలం గాదెపాడుకు చెందిన దాచేపల్లి కష్టారెడ్డి ఇటివల గుండెపోటుతో మృతి చెందారు.అయన సంస్మరణ సభ శనివారం నిర్వహించారు.ఈ సభలో నాయకులు మాట్లాడుతూ... అందరితో కలుపుగోలుగా ఉండే కల్మషం లేని వ్యక్తి అని కొనియాడారు.గాదెపాడు ప్రాంత ప్రజలకు ఏ సమస్య వచ్చినా దాని పరిష్కారంకోసం పట్టుబట్టి పని చేసేవారన్నారు.రైతాంగ సమస్యలపై ముందుడి పోరాటాలు నెరిపారని, చేపల సొసైటీ అభివద్ధి కోసం పని చేశారన్నారు. కష్టారెడ్డి ఆయన కుటుంబానికే కాక ఈప్రాంతానికి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, మాజీ జడ్పీటీసీలు ముత్యాల సత్యనారాయణ, బానోత్ దేవ్లానాయక్, ఉన్నం వీరందర్, వాంకుడోత్ జగన్, సీపీఐ(ఎం) నాయకులు కేసగాని రామ్మూర్తి, ఎండి ఇస్మాయిల్, కొండబోయిన ఉమావతి, తుమ్మోజు రామ్మూర్తి, తలారి దేవప్రకాశ్, గడిపర్తి వీరభద్రరావు, కేలోత్ సూర్యకుమార్, నాగళ్ళ శ్రీనివాసరావు, కేసగాని ఉపేందర్ రావు, పోతర్ల నాగేశ్వరరావు, నానబాల మల్లయ్య, బీఆరఎస్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, దారావత్ మంగీలాల్, హన్మకొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని బోదులబండ లో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి.30,31 రెండు రోజల పాటు నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది.మొత్తం 6 కస్టర్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ,ఖోఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ విభాగాలలో జరిగిన పోటీ రసవత్తరంగా జరిగాయి. విద్యార్థులకు రెండు రోజుల పాటు పెందుర్తి మధుసూదన్ రావు మెమోరియల్ ట్రస్టు వారు భోజన వసతి తో పాటు, బహుమతులు ప్రధానం చేశారు.దాదాపు రూ.65 వేల ను క్రీడల నిర్వహణ కు అందించి దాతృత్వం ను చాటుకున్నారు.మండల స్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బి చలపతిరావు సర్పంచ్ కట్టెకోల నాగార్జున రావు, క్రీడలు నిర్వహణ ఆర్గనైజర్ కార్యదర్శి డి రామకృష్ణ, హెచ్ఎం నిర్మలా కుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, పిడీలు,పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపు తో కేసీఆర్‌కు నోటీసులు మాజీ ఎంపీ నామ

**-కేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు మాజీ ఎంపీ నామ**

**-మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ కి సిట్ నోటీసులు : మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకు ఒట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ విచారణకు సహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని, తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారని అయితే ఏకపక్షంగా తిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని నామ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# అంగరంగ వైభవంగా ఇరుముడి కార్యక్రమం

**-ఊరూరా...అమ్మా శరణం..తిరుపతమ్మ శరణాలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం తిరుపతమ్మ మాలధారణ ఇరు ముడి కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగి ంది.41 రోజులు పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష ను పూర్తి చేసుకున్నారు.మండలం లోని నాచేపల్లి, నేలకొండపల్లి,పైనంపల్లి తదితర గ్రామాలలో మాలధారణ భక్తులు ఇరుముడి కార్యక్రమం జరిగింది.ఇరుముడి సందర్భంగా భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు. ప్రతీ ఊరూరా...అమ్మ శరణం... తిరుపతమ్మ శరణం అంటూ శరణఘోష ను వినిపించారు. కొత్తకొ త్తూరు లో జరిగిన కార్యక్రమంలో గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,సర్పంచ్ కళావతి,ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, గుగులోత్ వెంకటి,దీపిక తదితరులు పాల్గొన్నారు. నాచేపల్లి లో సర్పంచ్ మౌనిక,తేజవత్ గిరి స్వామి,నెహ్రూ,నరేష్, పుల్లయ్య,నగేష్, గణేష్,సైదులు,సాయి,అంజి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్:- 58వ డివిజను

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు గారిని పరామర్శించిన :- రఘునాథపాలెం మండలం భావోజి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ 58వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు గారు ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ కు గురై కాల్ ఫ్యాక్చర్ అయిందని తెలుసుకొని వారి స్వగృహంలో పరామర్శించిన రఘునాథపాలెం మండలం భావోజి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ మంగిబాయి రామకోటి గారు, ఉప సర్పంచ్ ధరావత్ కిషన్ గారు పరామర్శించిన వారిలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బాదావత్ నవీన్, అంగోతు సైదులు, ధరావత్ సుధాకర్, భూక్య నాగేశ్వరరావు, తేజావత్ నరేష్, తేజావత్ చంద్రశేఖర్, బానోత్ కలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

**-విలేకర్ల సమావేశంలో ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మధిర మున్సిపాలిటీలోని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వివినియోగించుకోవాలి మున్సిపాలిటి ఎన్నికల సందర్భంగా శుక్రవారం నామినేషన్లు కడవు పూర్తి అయ్యే సమయానికి 22 వార్డులకు వివిధ పార్టీల నుంచి 178 నామినేషన్ల దాఖలు అయ్యాయని మొత్తం నామినేషన్ల పత్రాలు ఆమోదించబడినట్లు అధికారులు తెలిపారు. శనివారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ తో కలిసి మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నామినేషన్లు, పరిశీలన పూర్తి అయినట్లు తెలిపారు. ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 వరకు నామినేషన్ విత్ డ్రా కు అవకాశం ఉందని తెలిపారు.ఒకే అభ్యర్థి రెండు మూడు వార్డుల్లో నామినేషన్ వేసుకున్న సందర్భంలో ఒక్క నామినేషన్ మాత్రమే ఉంచి మిగిలిన వాటిని విత్ డ్రా చేసుకొనవలెను లేని పక్షంలో పూర్తిగా నామినేషన్ చెల్లదన్నారు. ఎన్నికలకు సంబంధించి 17 ప్రాంతాల్లో 22 వార్డుల్లో 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. 14సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎవరైనా ఎన్నికల సమయంలో కావాలని సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే, వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను చేయనున్నట్లు వివరించారుఎన్నికల కోడ్ ఉన్నందున 50,000 కంటే ఎక్కువ డబ్బు కలిగి ఉన్న వ్యక్తులు తీసుకెళ్లే నగదు మూలాన్ని ధృవీకరించాలని లేకుంటే సీజ్ చేయబడుతుందన్నారు.డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అక్రమంగా మద్యం విక్రయం, పంపిణీ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు చెప్పడుతామని తెలిపారు. ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, మైక్ సెట్లు లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాలు వినియోగించరాదని స్పష్టం చేశారు.నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా జరగడానికి సహకరించిన పోలీస్, మీడియా మిత్రులకు, ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# స్పోర్ట్ష్ మీట్‌తో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం పెంపొందుతుంది

**-మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఐ యం ఏ చైర్మన్ ,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు .-ముగిసిన స్మార్ట్ కిడ్జ స్పోర్ట్స్ మీట్.**






**ఖమ్మం,, సూర్య (మేజర్ న్యూస్);**
స్పోర్ట్స్ మీట్ లతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఐయంఎ ప్రెసిడెంట్ ,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు తెలియజేశారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్మార్ట్ కిడ్జ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంచుతున్నాయి అన్నారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో మరింత చురుకుదనం , ఏకాగ్రత, పోటీ తత్వం , క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను క్రీడలతో పాటు అన్ని రంగాలలో నిత్యం ప్రోత్సహించి ఉన్నత స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిర్వహించిన స్మార్ట్ కిడ్జ స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు అన్ని రకాల క్రీడా పోటీలలో తమ సత్తా చాటి రాణించారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు పాఠ శాలలో సీనియర్ విద్యార్థులకు కబడ్డీ, కో కో, రన్నింగ్ పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా జరిగాయి. సభానంతరం 22 రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిధులు బహుమతి ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ కు దరఖాస్తులు గడువు పొడిగింపు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 31 :** ఉమ్మడి ఖమ్మం(కొత్తగూడెం) జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ దివ్యాంగుల నిరుద్యోగులకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 నెలలు పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 30.01.2026 నుంచి 22.02.2026 వరకు గడువు పొడగించారు పూర్తి వివరాలకు హ్రిజూ:ౕ/ంర్బ౦ఎఎఖితీఎశ్రీవ.ఎశీ.ఱఅ/ వెబ్ సైట్ సంప్రదించగలరు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలయును. అర్హులైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఖమ్మం జిల్లా కేంద్ర లో గల స్టడీ సర్కిల్ లో నిష్ణాతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో పాటు కాస్మోటిక్ ఛార్జీలు, మరియు బుక్ ఫండ్ ఇవ్వబడుతుంది.దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ లో మాత్రమే స్వీకరించబడతాయిఈ సదవకాశాన్ని ఖమ్మం జిల్లా అభ్యర్థులు వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు డా. ఎస్. వెంకటేశ్వర్లు తెలిపినారు వివరాలకు -9866726277, 7981988667

# క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన తహశీల్దార్,ఎంపీడీఓ





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
సిఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రధమ,ద్వితీయ బహుమతులను తహశీల్దార్ నారపోగు అరుణ,సిఎం కప్ మండల చైర్మన్, ఎంపీడీఓ హర్ష చేతుల మీదగా అందచేసారు.రెండు రోజుల నుండి కొనసాగిన సిఎం కప్ క్రీడలు శని వారంతో ముగిశాయి. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని మండల క్రీడా కార్యదర్శి శ్రీ షేక్ రంజాన్ అధ్యక్షతన తనికెళ్ళ పాఠశాల లో ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమమున కు ముఖ్య అతిథులుగా తహసీల్దార్ అరుణ, ఎంపీడీఓ గుగులోతు వర్ష సీఎం కప్ మండల కన్వీనర్ ఏం ఈ ఓ డి అబ్రహం స్థానిక సర్పంచ్ గడల కళావతి హాజరై గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ఐక్యతను,సమానత్వమును, శారీరక మానసిక భావాన్ని పెంపొందిసాయని,గ్రామలలో ఉన్న క్రీడాకారులను వెలికి తీయటానికి,క్రీడాకారులను తయారు చేయడానికి ఈ సీఎం కప్పు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు .క్రీడాకారుల్లో స్నేహ బంధాన్ని అలవర్చుకోవడానికి సాహసవంతులుగా తయారు కావడానికి,నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడానికి క్రీడవీధిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ నక్క వెంకటేశ్వర్లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బోడ సక్రమ్,నూనెవత్ శంకర్రావు, గుమ్మిడిల్లి రాంబాబు,నక్క మహేష్,రవి,రవికుమార్,మారతమ్మ,సాయి కృష్ణ గ్రామ పెద్దలు గడల భాస్కర్,గిరిబాబు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నాగమణి క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు. క్లాస్టర్స్ వారీగాపురుషుల విభాగంలో కబడ్డీ విన్నర్ గుబ్బగుర్తి క్లస్టర్,రన్నర్ తీగల బంజర,కోకో లో విన్నర్ సింగరాయపాలెం క్లస్టర్,రన్నర్ లింగగూడెం క్లస్టర్ క్రీడాకారులు గెలుపొందగ,వాలీబాల్ విన్నర్ కొనిజర్ల క్లస్టర్,రన్నర్ లింగగూడెం క్లస్టర్ క్రీడాకారులు బహుమతులు అందుకున్నారు. మహిళలు విభాగశీ నుండి కబడ్డీ విన్నర్ తనికెళ్ల క్లస్టర్,రన్నర్ పెద్దగోపతి క్లస్టర్, కోకో విన్నర్ సింగరాయపాలెం క్లస్టర్,రన్నర్ తీగల బంజర క్లస్టర్, వాలీబాల్ విన్నర్ పెద్దగోపతి క్లస్టర్,రన్నర్ తనికెళ్ళ క్లస్టర్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

# డోర్ టు డోర్ ప్రచారం

**– బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసంపూడి మహేష్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం నాడు 14వ వార్డు గాంధీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసంపూడి మహేష్ విస్తృతంగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతోనే గాంధీనగర్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొంటూ, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తైన కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతుగా నిలుస్తున్నారు. వార్డులో ఎన్నికల సందడి నెలకొన్నది.

# ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు'.. మావి చేతల పనులు!

- పదేళ్ల దొరల పాలనలో పేదలకు ఒరిగింది శూన్యం
- కమిషన్ల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం ఏమైందో చూడండి
- ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ పై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు





**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :** "ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్ల అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.

**అకౌంట్లు నింపుకోవడమే గత పాలకుల ధ్యేయం**

ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

**- చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం**

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.





**ఏదులాపురానికి కొత్త హంగులు**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్వీయంలో ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక శ్రీనివాసనగర్ లోని ఎస్వీయం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం రోజున వీడ్కోలు సమావేశం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకకు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ పాఠశాల విద్యార్థి దశను ముగించుకుని ఉన్నత విద్యా దశలోకి ప్రవేశిస్తున్న ఈ తరుణం వారి జీవితంలో అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాలు భవిష్యత్తుకు పునాది అని, రాబోయే బోర్డు పరీక్షల్లో విద్యార్థులందరూ ఏకాగ్రతతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పడుతున్న శ్రమను గుర్తు చేస్తూ, విద్యార్థులు ఎక్కడికి వెళ్లినా తమ మూలాలను, గురువులను మరచిపోకూడదని సూచించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాలలో స్థిరపడి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, కేవలం మార్కులు సంపాదించడమే విద్య ఉద్దేశ్యం కాదని, ఉత్తమ వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవడం ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని డైరెక్టర్ వివరించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదివి ఉన్నత పదవులను అలంకరించి పాఠశాలకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. డైరెక్టర్ ఉమా మాట్లాడుతూ, విద్యార్థులు ఈ పాఠశాలలో గడిపిన కాలం వారి జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ఇక్కడ నేర్చుకున్న విలువలను జీవితాంతం పాటించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలను భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో అలవర్చుకున్న క్రమశిక్షణే భవిష్యత్తులో విజయానికి పునాది అని, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు ఎంతో ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.. ఈ వేడుకలో 9వ తరగతి విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరపున ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు.

# "త్రివేణి" విద్యార్థుల సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

దేశ రక్షణలో తమ ప్రాణాలను ఇచ్చిన అమర జవానుల యొక్క త్యాగాలను స్మరించుకుంటూ సైనిక సంక్షేమానికి తోడ్పాడుగా మన త్రివేణి విద్యాసంస్థలోని విద్యార్థులందరూ కలిసి, త్రివేణి లోని ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరి వద్దనుండి,మరియూ వివిధ వర్గాల ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సైనికులు మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సైనికులకి, జవానులకి, అలాగే రైతులకి సహాయం చేసే కార్యక్రమంలో త్రివేణి మేనేజ్మెంట్, త్రివేణి పిల్లలు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కాలువలోకి దూసుకెళ్లిన స్కూటీ...

## -తల్లి,కూతురుకు తీవ్ర గాయాలు...

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కోదాడ-ఖమ్మం హైవే సర్వీస్ రోడ్డు ప్రమాదం జరిగింది .ప్రమాదవశాత్తు పంట కాలువ లోకి పల్టీకొడుతూ దూసుకెళ్లింది. దీంతో తల్లి,కూతురు కు తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది....స్థానికుల కథనం ప్రకారం వివరాలు,ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన తల్లి, కూతురు శనివారం స్కూటీ పై హైవే పక్కన సర్వీస్ రోడ్డు న బోదులబండ వైపు వెళ్తున్నారు. వెనక నుంచి లారీ వస్తుండుగా...పక్కకు జరిగే క్రమంలో



స్కూటీ అదుపు తప్పి...డ్రైనేజీ లేకపోవటంతో కాలువ లోకి దూసుకెళ్లింది.సిమెంట్ ర్యాంపు కావటంతో పల్టీకొట్టి ంది.ఈ ప్రమాదంలో ఇరువు రు కు తీవ్ర గాయాలైయ్యాయి. అటుగా వె ళ్తున్న ప్రయా ణికులు గమనించి కాలువ లోకి దిగి క్షతగాత్రులను. స్కూటీ ని బయటకు తీశారు. ఇరువురును స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు.

# ఖమ్మం గడ్డపై మహిళా క్రికెట్ గర్జన..

-ఇందిరా గాంధీ ఉమెన్ టీ20లో ఉత్తరాఖండ్ విజేత..
-రన్నరప్ గా ఉత్తరప్రదేశ్ జట్టు గెలుపు.
-నిర్వాహకులు మహమ్మద్ మతీన్, ఏ డబ్ల్యూ టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్యాల సేవలు బేష్.
-స్పోర్టివ్ గా తీసుకొని క్రికెట్ పోటీలలో హుషారుగా పాల్గొనండి..
-విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ మిసెస్ ఇండియా రన్నరప్ డాక్టర్ మహమ్మద్ ఫర్హా, డాక్టర్ ఎం.జి .వి. ప్రవీణ్ కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్ కుమార్, రాయల సతీష్.



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. ఉ బి.జి.ఎన్.ఆర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఇందిరా గాంధీ ఉమెన్ టి20 క్రికెట్ టోర్నమెంట్లో ఉత్తరాఖండ్ జట్టు ఘన విజయం సాధించగా, ఉత్తరప్రదేశ్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు వేడుకలో మాజీ మిసెస్ ఇండియా రన్నరప్, హైకోర్టు న్యాయవాది డాక్టర్ మహమ్మద్ ఫర్హా ప్రముఖ ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ ఎం.జి.వి. ప్రవీణ్ కుమార్, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డాక్టర్స్ మెడికల్ అకాడమీ చైర్మన్ రాయల సతీష్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఖమ్మం గడ్డపై అంతర్జాతీయ స్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్లు జరగాలని ఆకాంక్షించారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ మహమ్మద్ మతీన్, ఏడబ్ల్యుటీసీఏ డైరెక్టర్ సందీప్ ఆర్యల సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఖమ్మం గడ్డపై మహిళ క్రికెట్ టోర్నమెంట్లను నిర్వహించడం అభినందనీయమని, క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఏ డబ్ల్యు టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్య సేవలను వారు ప్రశంసించారు. కంటే ఫలితంగా క్రికెట్ టోర్నమెంట్ సాగిందని, మహిళా టోర్నమెంట్ నిర్వహించడం కత్తి మీద సాము లాంటిదని వారన్నారు. ఏడు రోజులపాటు నిర్వహించిన క్రీడ పోటీలు అధ్యంతం క్రికెట్ క్రీడాభిమానులను అలరించాయని, క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు మరింత ముందుకు వెళ్లే విధంగా క్రీడా నైపుణ్యాన్ని మెలకువలను నేర్చుకోవాలని, అపజయం పాలైన వారు పోటీలలో క్రికెట్ క్రీడలు జరిగిన లోపాలు మరల పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని వారన్నారు. ఈనెల 25న ప్రారంభమైన జాతీయస్థాయి ఉమెన్ టి20 క్రికెట్ క్రీడా పోటీలలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ , మహారాష్ట్ర, విదర్భ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ జట్లు పాల్గొన్నాయని చివరికి ఫైనల్స్ మ్యాచ్లో ఉత్తరఖండ్ ఉత్తరప్రదేశ్ జట్లు తలపడి కప్పు గెలుచుకోవడంలో ఉత్తరఖండ్ ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ద్వితీయ స్థానంలో ఉత్తర ప్రదేశ్ రన్నరప్ గా నిలిచిందని , ఒక క్రీడాకారిణి ప్రతి ఒక్క క్రీడాకారిణి స్పోర్టివ్ గా తీసుకొని క్రికెట్ పోటీలలో హుషారుగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకునే విధంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. గెలుపొందిన విజేతలు తాము కప్పు గెలుచుకోవడం ఆనందంగా ఉందని ఇక్కడ సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు.



### క్రీడాపోటీల వివరాలు.

శనివారం ఫైనల్ మ్యాచ్లో ఉత్తరఖండ్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసి విజయం సాధించింది.. 32 పరుగుల ఆధిక్యంతో ఉత్తరాఖండ్ జట్టు విన్నర్ గా నిలిచింది. ఉత్తరప్రదేశ్ జట్టు 18 ఒక ఓవర్లలో 10 వికెట్ నష్టానికి 90 పరుగులు చేసి అపజయం పాలై రన్నరప్ గా నిలిచింది.గెలుపు--ఓటములను స్పోర్టివ్‌గా స్వీకరించి ప్రతి క్రీడాకారిణి మరింత ప్రతిభ కనబర్చేలా ముందుకు సాగాలని సూచించారు.ఫైనల్ మ్యాచ్‌లో ఉత్తరాఖండ్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసి, ఉత్తరప్రదేశ్ జట్టును 18.1 ఓవర్లలో 90 పరుగులకే పరిమితం చేసింది. దీంతో 32 పరుగుల తేడాతో ఉత్తరాఖండ్ జట్టు విజేతగా నిలిచింది.డాక్టర్ మహమ్మద్ ఫర్హా, డాక్టర్ ఎం.జి.వి. ప్రవీణ్ కుమార్, కురువెళ్ల ప్రవీణ్ కుమార్, రాయల సతీష్, కన్వీనర్ మహమ్మద్ మతీన్, ఏడబ్ల్యుటీసీఏ డైరెక్టర్ సందీప్ ఆర్య, వివిధ రాష్ట్రాల మహిళా క్రికెట్ జట్లు, నిర్వాహకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



విన్నర్ ఉత్తరఖండ్



రన్నర్ ఉత్తరప్రదేశ్



### కృతజ్ఞతలు..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, క్రికెట్ క్రీడా పోటీలకు సహకరించిన రాజస్థాన్ మార్బుల్స్ అధినేత బావర్థి, ప్రముఖ ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, డాక్టర్స్ మెడికల్ అకాడమీ చైర్మెన్ , రాయల సతీష్, సుజుకి షోరూం బ్రాంచ్ అధినేత, రాయపూడి పవన్, ఎస్ బి ఐ టి ఆర్ జె సి కృష్ణ , రెజో నేన్స్ విద్యాసంస్థల అధినేత కొండా శ్రీధర్ రావు, ప్రముఖ కవి రచయిత సీనియర్ జర్నలిస్టు మంత్రి ప్రగడ శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ జాని పాషా, ఉమేష్ జి, డిఎన్ని న్యూస్, చక్రధర్, సిద్ధు, అభిషేక్ , గ్రౌండ్ మెన్ శ్రీను, ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ , పలు ప్రభుత్వ విభాగాల అధికారులకు నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది..

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సత్కారం

– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ప్రశంసాపత్రాల ప్రదానం

కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్

జిల్లా పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. పోలీస్ శాఖలో 43 సంవత్సరాల పాటు సేవలందించి ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై మంచా నాయక్‌ను, అలాగే 41 సంవత్సరాల సేవల అనంతరం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహి ంచి పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్సై సూర్యనారాయణలను జిల్లా ఎస్పీ శాలు వాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారు లు తమ సేవా కాలంలో పొందిన అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన అధికారుల అనుభవాలు నూత నంగా నియమితులైన అధికారులు, సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని దైనందిన జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికా రులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. వారికి ప్రభుత్వం నుండి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగ తిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటీఓ సుధాకర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









# వన దేవతలను దర్శించుకున్న శెట్టి



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

గత 40 సంవత్సరాలుగా మేడారం అమ్మవార్లను దర్శించుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు. కొలువై ఉన్న సమ్మక్క సారక్క అమ్మ వార్ల ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మూడు రోజులక పాటు జరిగిన మేడారం జాతరను దర్శించుకున్న కోట్లాది ప్రజలకు అధికారులకు నిరంతరం కృషి చేసిన సిబ్బందికి కలకాలం సుఖశాంతులు కలగాలని ఆ వనదేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# క్రీడలతో విద్యాభివృద్ధి

– ఆటల పోటీల వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.

– సీఎం కప్ పోటీల విజేతలకు బహుమతులు.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



ప్రతిభగల క్రీడాకారులను పల్లె స్థాయి నుంచి జాతీయస్థాయి పోటీలకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పల్లె ,పట్టణ స్థాయిలో " సీఎం కప్ " పోటీలను నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా 2 రోజుల పాటు సత్తుపల్లి పట్టణ స్థాయి పోటీలు ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించారు. శనివారం సాయంత్రం వివిధ పోటీల లో విజేతలకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ నరసింహ, మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు, ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్లు నాగేశ్వరరావు,సొందు, లైన్స్ క్లబ్ బాధ్యులు మందపాటి ప్రభాకర్ రెడ్డి , గోగడ రవికుమార్, విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రీడలను ప్రోత్సహించడం వలన విద్యార్థుల హాజరు శాతం పెరగడంతోపాటువారు చదువులో మంచి ఫలితాలను సాధిస్తారని పంపిణీ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అతిథులు పేర్కొన్నారు. ఆటల పోటీల వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారని, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు అచ్చన లాలయ్య ..బాగం

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



అమరజీవి అచ్చన లాలయ్య జీవితాంతం నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. శనివారం పెద్దమునగాల గ్రామంలో తలారి కృష్ణ అధ్యక్షతన లాలయ్య ఐదవ వర్ధంతి సభలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన బాగం మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం,కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన ఉత్తమ కమ్యూనిస్టుని ప్రజా పోరాటంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వెనకడుగువేయని ధైర్యశాలని కొనియాడారు. జనవరి 18న ఖమ్మంలో జరిగిన సిపిఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ కమ్యూనిస్టులు లేరని చెప్పుకునే వాళ్లకు సమాధానంగా నిలిచిందని అన్నారు.ఆ ఉత్సవాల స్ఫూర్తితో భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ లాలయ్యతో సుదీర్ఘకాలం కలసి పనిచేశానని రైతు సంఘములో జిల్లా నాయకులుగా రైతుల సమస్యల కోసం పోరాటం చేసామని గుర్తు చేశారు.వారి ఆశయాలను సాధించటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు తాటి వెంకటేశ్వర్లు ఏపూరి లతా దేవి పోర్టు కళావతి మండల కార్యదర్శి గడల భాస్కరరావు జిల్లా సమితి సభ్యులు పాపగంటి సుదర్శన్ మనీగా కోటేశ్వరరావు పెద్ద మునగాల ఉప సర్పంచ్ సుంకర రాధాకృష్ణ పిట్టల రాంబాబు తలారి పాపయ్య తుప్పతీ ముత్తయ్య అర్చనన శ్రీను ఏపూరి భాస్కరరావు దాసరి వెంకయ్య పాల్గొన్నారు.

# బస్టాండ్ నుండి ఎంపీడీవో ఆఫీసు వరకు 40 అ"రోడ్డు వెయ్యాలని

:-ఎమ్మెల్యేకి వినతి



వైరా సూర్య ఆర్సీ:--

వైరామున్సిపాలిటీఆరవవార్డు పాత కూరగాయల మార్కెట్. లీలా సుందరయ్య నగర్ లో .అమృత ప్రాజెక్ట్ వాటర్ ట్యాంకి 16 కోట్ల. నిధులతో మూడు ట్యాంకులు నిర్మించాలని . ఉన్నది వైరా బస్టాండ్ నుంచి ఎండిఓ ఆఫీస్ దాకా 40. అడుగులు.రోడ్డు తీయాలని .ఆ పరిసర ప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారు నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాంకు.రోడ్డు మీదకి వస్తుందని దాన్ని మూడు అడుగులు వెనక్కి జరపాలని భవిష్యత్తులో 40.అడుగుల రోడ్డు తీస్తున్నారు .కాబట్టి ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది . ముందు చూపుతో. ఆ ట్యాంక్ ని మూడు అడుగులు ఎన్ని కి జరపాలని ట్యాంక్ నిర్మాణంలో. మున్సిపాలిటీగా అధికారులు. పునర్ . ఆలోచనచేయాలని. అధికారులకి సూచిస్తూ భవిష్యత్తులో 100 సంవత్సరాలకి. సరిపోను ట్యాంక్ నిర్మించాలని వైరా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తూ వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కి.వినతి .పత్రం .ఇస్తున్నాము ఎమ్మెల్యే సానుకూలంగా ఈ అమృత ప్రాజెక్టు వైరాకు వచ్చినందుకు సంతోషిస్తూ భవిష్యత్తులో ఈ రోడ్డు నలభై అడుగులు చేయాలని ఆ ప్రజలంతా కోరుకుంటూ నారు. మీరు చేస్తారని నమ్మకం ఉంది నిర్మాణంలో ఉన్నప్పుడే తమ దృష్టికి తెలియపరుస్తూ నాము. వైరా తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వరరావు. మాజీ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు. మందడపు మధుసూదనరావు . మండల కార్యదర్శి .గాలి రామకృష్ణ. చావా కాంతారావు మద్దినేని రామారావు కందిమల్ల శ్రీనివాసరావు కొండపల్లి నారాయణ. తూనాటి సత్యం. డి వెంకటేశ్వరావు పాల్గొన్నారు

# రాజకీయ కక్ష సాధింపుతో కేసీఆర్‌కు నోటీసులు

-కేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు

-మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ కి సిట్ నోటీసులు

-మాజీ ఎంపీ నామ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్



విచారణకు సహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని, తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారని అయితే ఏకపక్షంగా తిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని నామ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగు తుందని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ పదేండ్లపాలనే మమ్మల్ని గెలిపిస్తుంది

- మొదటి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కర్నాటి నాగమణి







కల్లూరు జనవరి 31 (సూర్య న్యూస్)

బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో చేసిన పరిపాలన, ఇచ్చిన సంక్షేమ అభివృద్ధి పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని మున్సిపాలిటీ పరిధి మొదటి వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నాటి నాగమణి అయ్యప్ప రెడ్డి అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశారని, వారు చేసిన అభివృద్ధితోనే మేము విజయం సాధిస్తామని అన్నారు.కప్పల బంధం గ్రామంలో మొదటి వార్డు పరిధిలో డ్రైనేజీ సమస్య ,డ్రింకింగ్ వాటర్ సమస్య ఉందని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కౌన్సిలర్ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు .మొదటి వార్డులో విజయం సాధించి వార్డు పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం చేసే దిశగా పనిచేస్తామని వార్డు సభ్యులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ పాలనలోచేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీకారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కర్నాటి చిన్న వెంకటరెడ్డి, కర్నాటి సాంబశివరెడ్డి, కర్నాటి సదాశివరెడ్డి, తల్లపురెడ్డి కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ నందిగామ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ మందపాటి మాధవ రెడ్డి, ఎర్రమల చెన్నారెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న

-ఎమ్మార్వో,ఎంపీడీవో, ఎంఈఓ





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ.నేలకొండపల్లి మండల పరిధిలోని బోదుల బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్పు మండల స్థాయి క్రీడలు ముగింపు కార్యక్రమంలో గెలుపొ ందిన క్రీడాకారులకు బహుమతులు అందించిన అధికారులు.ఈ సంద ర్భంగా ఎంపీడీవో యర్రయ్య మాట్లా డుతూ... క్రీడల్లో గెలుపొందిన వారిని అభినందించారు. మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆటల్లో రాణిస్తూ రాష్ట్ర జిల్లా స్థాయి బహుమతులు తీసుకు రావాలని అన్నారు. ఆటలతో పాటు విద్యలో విద్యార్థులు రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంఈఓ చలపతిరావు, పిఎంఆర్ ట్రస్ట్ సభ్యులు ప్రగతి, ప్రసాద్,అఖిల్ స్థానిక పాఠశాల హెచ్ఎం నిర్మల,సురపనేని రామకృష్ణ,స్థానిక పంచాయతీ కార్యదర్శి సాహెబ్ ఆలీ, టీడీలు,క్లస్టర్ ఇంచార్జీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి (45)

కల్లూరు సూర్య న్యూస్



జనవరి 31 :

మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మేకల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో పూర్తిగా గాయపడి ఖమ్మం లో గల ఓ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు ఇతనికి భార్య నిర్మల కుమారుడు ఉదయ్ కుమార్ (15) కుమార్తె ప్రియాంక (13)ఉన్నారు అనంతరం మృతుడు భౌతిక కాయాన్ని శవ పరీక్షల నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ దావ ఖానాకు తరలించారు విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు రమేష్ పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యాన్ని కలుగజేశారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**-ఖమ్మం నగరం 6, 7వ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
శనివారం నగరంలోని 6, 7 డివిజన్లలో కోటీ యాభై లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నగర జనాభా ఐదు లక్షలతో శరవేగంగా విస్తరిస్తోందని, అందుకనుగుణంగా రహదారులు, త్రాగునీరు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులు పది కాలాలపాటు ఉపయోగ పడేటట్టుగా చూడాలన్నారు. ప్రజ లు సుఖశాంతులతోటి సం తోషంగా ఉండాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉం డాలని, ఖాళీ స్థలాల్లో చెత్తాచె దారం లేకుండా, నీరు నిల్వ కుండా చూడాలని అ న్నారు.విద్యా, వైద్య సౌకర్యాలు రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విధంగా ఖమ్మం లో ఉన్నాయన్నారు. దేశంలో పేరున్న స్వామి నారాయణ విశ్వవిద్యాలయం మన దగ్గరనే ఏర్పాటు చేశా మన్నారు. మెడికల్ కాలేజీ కూడా రేపు రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి తోటి ప్రారంభోత్సవం చేస్తారని, అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతవరకు వీలు ఉంటే అంతవరకు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నామని, డ్రైనేజీ, అండర్ డ్రైనేజ్ కు ప్రాధాన్యత ఇస్తూన్నామని తెలిపారు. రోడ్లు వెడల్పు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని మంత్రి అన్నారు. గోశాల కు రోడ్డు వెడల్పు చేస్తామని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్టు మంత్రి అన్నారు. హైదరాబాద్ కంటే ఆసుపత్రులు,విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నా మన్నారు. ఖమ్మం లో నివసించాలని ఆంధ్ర వాళ్ళు కూడా ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ ప్రధాన సమస్యలని గుర్తించి అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు, యూజీడీ కింద రూ.250 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. కొత్తగా విలీనమైన పంచాయతీల్లో రహదారులు, డ్రైన్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి అన్నారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ పనులు పక్కాగా దీర్ఘకాలం ఉపయోగపడేలా చేస్తామని తెలిపారు. ప్రతి ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. విద్య, వైద్యం మెరుగ్గా ఉండటంతో ఇతర జిల్లాల ప్రజలు కూడా ఖమ్మంలో స్థిరపడుతున్నారని అన్నారు.ఖమ్మాన్ని శుభ్రమైన పట్టణంగా, సౌకర్యాలున్న నగరంగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జీవితంలో కష్ట పడితే దేనినైనా సాధించవచ్చు

**-ఆర్జేసి జూనియర్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**

**-వేడుకగా ఫెయిర్ వెల్ డే, -ఆట,పాట లతో అలరించిన విద్యార్థులు**













**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జీవితంలో విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక ప్రకారం కష్టపడితే దేనినైనా సాధించవచ్చు అని ఆర్జేసి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు.స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలోని ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ డే కార్యక్రమం విద్యార్థుల ఆట,పాట లతో వారి కేరింతల నడుమ వేడుకగా జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన డ్యాన్సులతో పాటు సోలో,బ్రేక్,క్లాసికల్ డ్యాన్సులు చూపరులను ఆకట్టుకున్నాయి. తొలుత ఈ కార్యక్రమానికి అతిథి గా హాజరైన కృష్ణ కళాశాల అధ్యాపకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఆర్జేసి జూనియర్ కళాశాల తన ప్రస్థానంలో అనేక విజయాలు సాధించిందని తెలిపారు.తమ కళాశాల కు చెందిన అనేక మంది విద్యార్థులు సైంటిస్టు, విద్యా, కళా,క్రీడా, వ్యాపార, రాజకీయ,ప్రభుత్వ ఉద్యోగ రంగాలలో స్థిర పడి ఉన్నారని తెలిపారు .దీనితో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత ఆర్జేసిదే నన్నారు. డిగ్రీ స్థాయి లో బహుళ జాతి కంపెనీల్లో ప్లేస్మెంట్ లు సాధించిన ఘనత కూడా తమ కళాశాలకే దక్కుతుందన్నారు.ఇప్పటి వరకు కళాశాల విద్యార్థులు సాగించిన విజయ పరంపరను ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా కొనసాగించాలని సూచించారు.దీనికి విద్యార్థులు నిరంతరం కళాశాలకు హాజరవుతూ ఉపాద్యాయులు చెప్పినదాన్ని అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం కష్టపడితే సాధించ వచ్చన్నారు.నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని,ఆదిశ లోనే ఇప్పటి వరకు తమ విద్యార్థులు నడుచుకున్నారని, ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా ఆవిధంగా ముందుకు సాగుతూ తల్లిదం డ్రుల కలల ను నెరవేర్చాలని,తద్వారా మీకు పాఠాలు చెప్పిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరం పలు విభాగాలలో,పరీక్షలలో గెలుపొందిన పలువురు విద్యార్థులకు,తెలుగు అధ్యాపకులు నరేష్ ఆధ్వర్యం లో తెలుగులో మంచి మార్కులు సాధించిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.చివరగా కార్యక్రమానికి అతిథి గా విచ్చేసిన కృష్ణను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి. ఐ.టి. కళాశాల డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జ్ టి.ఉపేందర్ ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య లతో పాటు పలువురు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 01 ఫిబ్రవరి 2026

# ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రాధాన్యత పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులతో దళిత బంధు, మెప్మా, సోలార్ పవర్ ప్లాంట్స్, టూరిజం, భూసేకరణ, ఇందిరా మహిళా డైరీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, అక్షయపాత్ర, ప్రభుత్వ కళాశాలల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ప్రాధాన్యత క్రమంలో చేపట్టే పనులు వ్యక్తిగత శ్రద్ధతో త్వరితగతిన పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. దళిత బంధు యూనిట్ల పెండింగ్ విడుదల పూర్తి చేయాలన్నారు. డైవర్ట్ అయిన యూనిట్ల విషయంలో చర్యలు వేగవంతం చేయాలన్నారు. మధిర నియోజకవర్గంలో మెప్మా కార్యకలాపాలు చేపట్టాలన్నారు. క్రొత్తగా 200 పట్టణ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుకు, 2000 మంది క్రొత్త సభ్యులను చేర్పుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర లో శిక్షణా కేంద్రం ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. బల్క్ గా యూనిట్ల తయారీకి ఏజన్సీ తో టై అప్ చేయాలన్నారు. వీక్లి కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. ఎర్రుపాలెం మండలం రాజుపాలెం, కల్లూరు మండలం చిన్న కోరుకోండి లలో ఏర్పాటుచేస్తున్న ఒక మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8 లోపు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ పనులు వేగవంతం చేయాలన్నారు. జమలాపురం పర్యాటక అభివృద్ధి పనుల్లో చైన్ లింక్ ఫెన్సింగ్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, సెక్యూరిటీ క్యాబిన్, టికెట్ కౌంటర్, చిల్డ్రన్ ప్లే ఏరియా, అడ్వాంచర్ పార్క్ పనులు పూర్తి చేయాలన్నారు. బౌద్ధస్తూపం పనులు వేగవంతం చేయాలన్నారు. స్తూపం వద్ద పనులతోపాటు, పర్యాటకుల ఆకర్షణకు బాలసముద్రం చెరువులో బోటింగ్, బండ్ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. మెడిటేషన్ కేంద్రంతో బౌద్ధ స్థూపాన్ని చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. గుర్రాలపాడు అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కమర్షియల్ కాంప్లెక్స్, హెల్త్ సబ్ సెంటర్, చెల్డ్రెన్స్ పార్క్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. హరిత హోటల్ నిర్మాణానికి స్థల గుర్తింపు చేయాలన్నారు. రాయపట్నం హై లెవల్ బ్రిడ్జ్, మధిర ఓఆర్ఆర్ లకు స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. వైరా డంపింగ్ యార్డ్ కు కావాల్సిన స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ మహిళా డెయిరీ ఏర్పాటుకు ఇంకనూ చేపట్టాల్సిన చర్యలను వేగం చేయాలన్నారు. పాల ధర ఎక్కువ వచ్చేలా హెరిటేజ్, మదర్, అమూల్ డెయిరీలను సంప్రదించాలన్నారు. మరో విడత గేదెల కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో క్యాటిల్ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. బిఎంసియు ల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. తెలంగాణ మాడల్ స్కూళ్ల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. స్కూళ్ల నమూనా, ఖర్చు వివరాలతో ప్రణాళిక చేయాలన్నారు. 12 స్కూళ్ల అభివృద్ధి లో భాగంగా స్కూళ్లలో స్థలం లభ్యత, చేపట్టాల్సిన సౌకర్యాలపై నివేదిక సమర్పించాలన్నారు. అక్షయపాత్ర ద్వారా హైజనిక్ ఫుడ్ అందుతుందని కలెక్టర్ అన్నారు. సెంట్రలైజ్ కిచెన్ ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలన్నారు. మధిర డిగ్రీ కళాశాల, సిరిపురం ఐటిఐ , సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధిర జూనియర్ కళాశాల, బనిగండ్లపాడు జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. కళాశాల ల మరమ్మతులకు మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. వైరా, సత్తుపల్లి, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో మంజూరైన వీటిలో, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిగతా చోట పురోగతిలో ఉన్న పనుల్లో వేగం పెంచాలని, పూర్తయిన పనుల రికార్డులు నమోదుచేసి, బిల్లుల చెల్లింపుకు వెంట వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. కెజిబివి స్కూళ్ల పెయింటింగ్ చేయాలన్నారు. ప్రాధాన్యత పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేస్తూ, రోజువారీ పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఇఓ చైతన్య జైని, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, డిఆర్డీవో శ్రీరామ్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నడకకు సౌకర్యం, భద్రతగా ఫుట్ పాత్‌లు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-వికలాంగులు, వృద్ధులు, చిన్న పిల్లలకు అనుకూలంగా రూపొందించాలి**

**ఫుట్‌పాత్ లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి**

**-ఎస్ఆర్‌డబీజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ గ్రానైట్ టైల్స్ ఏర్పాటు పనుల డిజైన్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, ఆర్యోగం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడు తున్న అభివృద్ధి పనుల పురోగ తిని శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభి షేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. ఎస్ఆర్ డబీజిఎన్ఆర్ ప్రభు త్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ పై వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసే పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలి ంచారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగర అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాల నిర్మాణంతోనే కాకుండా ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే మౌళిక వసతులతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లు నడక ద్వారా ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. లైట్ గ్రే రంగులో గ్రానైట్ రాళ్లు ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉపయోగపడతాయని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, వాహనాలపై ఆధారపడకుండా నడకకు అనుకూలమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా కాలుష్యం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ యాకుబ్ అలీ, ఖమ్మం గ్రానైట్ యాజమాన్యాలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణను పకడ్బందీగా నిర్వహించాలి..

## –రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల మ్యాపింగ్ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వారి తరపున ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని అన్నారు. జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ పట్ల







రాజకీయ పార్టీలకు అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పెండింగ్ ఫారం 6, 6ఏ, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ స్థితిలోనైనా తల్లి ప్రేమ ఒక్కటే....

## –బిడ్డ ఆకలికి తల్లి ఆరాటం... బ్రతుకుతో పోరాటం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....** వెల లేనిది ఎనలేనిదీ మాతృ హృదయం బిడ్డ ఆకలి తీర్చేందుకు ఎలాంటి పరిస్థితిలోనైనా తల్లి పడే తపన ఆరాటం పెనుబల్లి మండలం వియ్యంబంజర్ సెంటర్లో కనిపించింది. అంగవైకల్యరాలైన ఆ తల్లికి నడుము వంగిపోయి చేతి కర్ర ఆసరాతో నడుస్తూ.... తన నడుమునే ఉయ్యాల పాన్పుగ చేసి తన బిడ్డను మోస్తూ యాచిస్తూ బిడ్డ ఆకలి తీరుస్తుంది. ఆ తల్లి పరిస్థితికి చలించి ప్రతి ఒక్కరూ స్పందించి సహాయం అందించారు. ఏలాంటి పరిస్థితిలోనైనా తల్లికి బిడ్డ భారంగా భావించదని తల్లి ప్రేమకు విశ్వంలో ఏది సాటి రాదని ఈ దృశ్యం నిదర్శనం.

# కూసుమంచి ZPHSలో సీఎం కప్ క్రీడలు ఘన విజయం



**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ :** కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా, విజయవంతంగా ముగిశాయి. రెండు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.మొదటి రోజు కబడ్డీ, కోకో పోటీలు జరగగా, రెండో రోజు వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులను అలరించారు. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి, ఎంపీడీవో టి. జశ్వంత్ కుమార్, ఎంఈఓ ( ఎఫ్ఎ సి) ఆర్. వీరాస్వామి, పిడి , పి ఈ టి లు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లా డుతూ, గెలుపు––ఓటములు సహజమేనని, ఓటమి ఎదురైనప్పటికీ నిరాశ చెందకుండా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఓటమి అంతం కాదని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. గెలిచిన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గెలుపుతోనే ఆగిపోకుండా కన్సిట్యూన్సీ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.అలాగే బాలిక క్రీడాకారులు ఆటపాటలతో పాటు చదువులోనూ అబ్బాయిలతో సమానంగా పోటీ పడుతూ ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన సీఎం కఫ్ క్రీడలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండలం లోని బోదుల బండ లో నిర్వహించిన సీఎం కఫ్ మండల స్థాయి పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి.30,31 రెండు రోజల పాటు నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది.మొత్తం 6 కస్టర్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.కబడ్డీ,ఖోఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ విభాగాలలో జరిగిన పోటీ రసవత్తరంగా జరిగాయి. వాలీబాల్ ఫైనల్ గేమ్ లో క్రీడాకారులకు కరచలనం చేస్తూ అభినందిస్తూ కోర్టులో నడిచిన జర్నలిస్టు జిల్లా నాయకులు పెంటమళ్ళ కోటయ్య,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు.విద్యార్థులకు రెండు రోజుల పాటు పెందుర్తి మధుసూదన్ రావు మెమోరియల్ ట్రస్టు వారు భోజన వసతి తో పాటు,బహుమతులు ప్రధానం చేశారు.దాదాపు రూ.65 వేల ను క్రీడల నిర్వహణ కు అందించి దాతృత్వం ను చాటుకున్నారు.మండల స్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బి చలపతిరావు సర్పంచ్ కట్టెకోల నాగార్జున రావు, క్రీడలు నిర్వహణ ఆర్గనైజర్ కార్యదర్శి డి రామకృష్ణ, హెచ్ఎం నిర్మలా కుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, పిడీలు,పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యాప్ బుకింగ్ ద్వారా యూరియా కొనుగోలు సులభతరం:డిఏఓ పుల్లయ్య



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...** ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా సరఫరాను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య శనివారం పరిశీలించారు.కూసుమంచి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్,జక్కేపల్లి సొసైటీలలో యూరియా పంపిణీ విధానాన్ని ఆయన పరిశీలించి రైతులకు యాప్ వినియోగించుకునే విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకొని కొనుగోలు చేసిన రైతులతో ఆయన చర్చించి వారి అనుభవాలను తెలుసుకున్నారు.అనంతరం కూసుమంచి గ్రామంలోని చెన్ను రవి యాదవ్ అనే యువరైతు తనకు గల 12 ఎకరాలలో వరి సాగు చేశానని,యాప్ ద్వారా బుకింగ్ చేసిన వెంటనే యూరియా కొనుగోలు చేశానని తెలిపారు.యాప్ వాడకం చాలా సులభతరంగా సౌకర్యవంతంగా ఉందని,గతంలో యూరియా కొనుగోలు కోసం పడ్డ ఇబ్బందులు ఏమి లేవని,ఇంటి వద్దనే ఉండి బుక్ చేసుకున్నానని వెల్లడించారు.వ్యవసాయ శాఖ వారు యాప్ ద్వారా బుక్ చేసుకోవడంలో అవగాహన కల్పించారని రవి యాదవ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక రైతులు సాగు చేస్తున్న వరి పొలాలను సందర్శించి,చీడపీడలపై అవగాహన కల్పించారు,వరిలో అక్కడక్కడ జింకులోపం గమనించడం జరిగిందని నివారణకు జింకు సల్ఫేట్ లీటర్ నీటిలో రెండు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ప్రస్తుత వాతావరణంలో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి,వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మాని ంచి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషన ర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్ర మంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరవ ఃణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విర మణ పొందిన వారు డి. రామయ్య (ఎస్సై ), ఏ.గోపి (ఏఆర్ ఎస్సై), ఎస్కె. యాకుబ్ పాషా (ఏఆర్ఎస్సై), పి.శాంతారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్)జి. వెంకన్న (హోంగార్డ్ ూాజ )ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సుశీల్ సింగ్ , =× శ్రీశైలం,నాగుల్ మీరా పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు,ూతీంఱ లక్ష్మణరావు ఖమ్మం జిల్లా హోం గార్డ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, సభ్యులు జక్ష్ర నాగరాజు తదితలు పాల్గొన్నారు.

# ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఆన్లైన్లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లోడబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్టశీలోని వైజాగ్ సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయమై ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను" 1,80,000 " రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన ఉమా శంకర్ 35 సం: హేమలత 35 సం: లను , వైజాగ్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.సైబర్ క్రైమ్ డి.ఎస్పీ, ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్, కానిస్టే బుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ ప్రసాద్ ,అఫ్సనా పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ప్రత్యర్థులవి సొల్లు కబుర్లు మావి చేతల పనులు

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పై ఘాటు విమర్శలు**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి సొల్లు కబుర్లు, మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని,పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు.శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3,4,5,6,25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని,ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప,సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారన్నారు.లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి,కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోందని,ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.



**చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం**

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి,అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం, ఉచిత బస్సు ప్రయాణం, రూ 500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నామని,ఇవే తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.

**ఏదులాపురానికి కొత్త హంగులు**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పొంగులేటి పునరుద్ఘాటించారు.వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తా మన్నారు.ఎఫ్ సిఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వరదయ్యకి ఆర్థిక సాయం

**కల్లూరు, జనవరి 31 (సూర్య న్యూస్) :**



మన సమాజంలో మాటలకే పరిమితమయ్యే సానుభూతి కంటే, చేతలతో చూపించే మానవత్వమే నిజమైన సేవ అని మరోసారి నిరూపించారు. కల్లూరు మున్సిపాలిటీ శాంతినగర్ కు చెందిన ప్రజాసేవకుడు, మాజీ వార్డు సభ్యులు నెంబర్ వెంకట్ (కొత్తపల్లి వెంకటేశ్వర్లు). నాలుగు తీయని మాటలు చెప్పడం కన్నా నాలుగు రూపాయలు దానం చేయడమే గొప్పది అనే ఆలోచనను తన జీవిత సూత్రంగా మార్చుకుని ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచారు.శాంతినగర్‌కు చెందిన వేల్పుల వరదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఊపిరితిత్తులు, గుండె సంబంధిత సమస్యలతో ఆయన ప్రస్తుతం జీవన్మరణ పోరాటం చేస్తున్నారు. ఈ కఠిన పరిస్థితిలో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నెంబర్ వెంకట్ వెంటనే స్పందించి, ఆసుపత్రికి చేరుకుని వరదయ్య కుటుంబాన్ని పరామర్శించారు.ఆసుపత్రి ప్రాంగణంలో వరదయ్య కుమారుడు ప్రశాంత్, వారి కుమార్తెను కలిసి, తన వంతు సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే గుణం ప్రతి మనిషిలో ఉండాలి. భగవంతుడు నాకు ఆ మనసును కలుగజేశాడు. మాటలకే పరిమితం కాకుండా, చేతలతో సహాయం చేయడంలోనే నిజమైన మానవత్వం దాగి ఉంది అని అన్నారు. వరదయ్య త్వరగా కోలుకుని క్షేమంగా ఇంటికి చేరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే ఈ కష్ట సమయంలో శాంతినగర్‌లోని ప్రతి ఒక్కరూ వరదయ్య కుటుంబానికి అండగా నిలవాలని, తమ వంతు సహాయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న సహాయమైనా, అది బాధలో ఉన్న కుటుంబానికి పెద్ద ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.నెంబర్ వెంకట్ చేసిన ఈ సహాయం, కేవలం ఆర్థిక సాయంగా మాత్రమే కాకుండా, మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. రాజకీయాలు, హోదాలు పక్కనపెట్టి, ఒక మనిషిగా మరో మనిషి బాధను అర్థం చేసుకుని స్పందించిన తీరు పలువురి హృదయాలను కదిలిస్తోంది. ఇలాంటి సందర్భాల్లో ముందుకొచ్చి సహాయం చేయడం వల్లే సమాజంలో ఐక్యత, పరస్పర విశ్వాసం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అందరం చేయి కలిపి సహాయం చేద్దాం అనే నినాదం ఈ ఘటనతో మరింత బలపడింది. మాటలకే పరిమితమవకుండా, అవసరంలో ఉన్నవారికి చేయూతనిచ్చే సంస్కృతి కొనసాగితేనే సమాజం నిజంగా ముందుకు సాగుతుందని ఈ సంఘటన మరోసారి గుర్తు చేసింది. ఇది ఏమైనా వరదయ్య త్వరగా కోలుకొని ఇంటికి క్షేమంగా రావాలని కోరుకుందాం.

# కెసిఆర్ నివాసానికి సిట్ నోటీసులు అంటించడాన్ని తీవ్రంగా ఖండించిన

**మాజీ మంత్రిపువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాదనుకున్న తెలంగాణ ను ఉక్కు పిడికిలితో సబ్బండ వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి ఢిల్లీని గడగడలాడించి దశాబ్దాల తెలంగాణ కలను నెరవేర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ పది సంవత్సరాలు తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టి అట అభివృద్ధి సంక్షేమంతో పాలించిన నాయకుడు కేసీఆర్ అటువంటి నాయకుడిపై కక్ష సాధింపు చర్యలు చేయడం తెలంగాణ సమాజం గమనిస్తుంది రాబోయే రోజుల్లో ప్రజలు తప్పక బుద్ధి చెబుతారు రాష్ట్రమంతా కెసిఆర్ రాక కోసం ఎదురుచూస్తున్నారు ప్రజాక్షేత్రంలో తప్పక మీకు ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.

# కిష్టాపురంలో రైతులకు వేప నూనె మారు పురుగుమందుల పంపిణీ

**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ :**



జాతీయ ఆహార భద్రతా పథకం (చీఖీూవీ) కింద కూసుమంచి మండలంలోని కిష్టాపురం గ్రామంలో రైతులకు వేప నూనె ఆధారిత మారు పురుగుమందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి పెసర పంటను పరిశీలించారు. పెసర సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలలో జాతీయ ఆహార భద్రతా పథకం ద్వారా 100 శాతం రాయితీతో వేప నూనె మరియు పురుగుమందులను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ బాబాతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులు సమగ్ర సాగు పద్ధతులు పాటిస్తూ, మారు పురుగుమందుల వినియోగంతో ఖర్చులు తగ్గించుకొని దిగుబడులు పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

# గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**మధిర సూర్య రూరల్**



మధిర మండలం,దెందుకూరు గ్రామంలోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనకి చేశారు.గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను, నిల్వలను తనిఖీ చేశారు.. ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు,బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు..

# ప్రభుత్వ జూనియర్ కళాశాల కూసుమంచిలో ఘనంగా ఫేర్వెల్ డే



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి.వీరభద్రరావు మాట్లాడుతూ,2024 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు గొప్ప విద్యావకాశాన్ని కల్పించారని అన్నారు. ఈ కళాశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్య దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థినీ-విద్యార్థులు పాటలు, నృత్యాలు, వివిధ కళా ప్రదర్శనలతో తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నేస్తం ఫౌండేషన్ చైర్మన్ చిలక నాగార్జునతో పాటు ఫౌండేషన్ సభ్యులు కార్యక్రమానికి హాజరై, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ--విద్యార్థులకు మొత్తం రూ.10,000/- నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఈ ఫేర్వెల్ డే కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ--విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాగి తీగ దొంగలను అదుపులోకి తీసుకున్న దమ్మపేట పోలీసులు..

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి సతీష్ కుమార్..**





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని గురువాయిగూడెం, గురువాయిగూడెం తొట్టి పంపు మందలపల్లి, దమ్మపేట గ్రామ శివారులలో కరెంటు ట్రాన్స్ఫార్మర్ నుండి రాగి తీగను దొంగిలించి జల్సాలు చేస్తున్న ముఠాను స్థానిక ఎస్సై బి సాయి కిషోర్ రెడ్డి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు ఈ సంఘటనకు సంబంధించి పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి శనివారం వివరాలు వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పల్లా లోవరాజు (33) రేవు సుధీర్ (19) సారిక సురేష్ (28)లు స్నేహితులై ఉండగా మీరు చేస్తున్న తాపీ పనిలో మీరు విలాసాలకు తగినంత డబ్బులు రాకపోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డారని ఈ క్రమంలోనే ట్రాన్స్ఫార్మర్ల నుండి రాగి వైర్ లను దొంగిలించి విలాసాలు చేస్తుండే వారని తెలిపారు ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో చోరీలకు పాల్పడ్డారని కొత్తగూడెం జిల్లాలో 2025 సంవత్సరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారని తెలిపారు ఈ దిశలోనే మండలంలో దొంగిలించిన 90 కిలోల రాగి వైరును దమ్మపేట గ్రామంలోని ఒక ప్రాంతంలో చెట్ల పొదలలో దాచిపెట్టి శనివారం ఉదయం రాజమండ్రి లో విక్రయించేందుకు కారు డిక్కీ లో పెట్టుకొని వెళుతుండగా స్థానిక యస్ ఐ సాయికిషోర్ రెడ్డి అచ్యుతపురం క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కారు డిక్కీలో ఉన్న రాగి వైరును గుర్తించి అనుమానం వచ్చి వారి స్టైయిల్ లో అరా తీయగా వైరు ను దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు డీఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు..

# సాయి ఎక్సలెంట్ స్కూల్ లో డిజిటల్ క్లాసులు ప్రారంభం

**- బ్రోచర్ ను విడుదల చేసిన జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి**
**- పేద విద్యార్థులకు డిజిటల్ క్లాసులు అందించడమే లక్ష్యం :కృష్ణప్రసాద్**






జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని సాయి ఎక్సెలెంట్ పాఠశాలలో డిజిటల్ క్లాసులను జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీ లక్ష్మి శనివారం ప్రారంభించారు.అందుకు సంబందించిన డిజిటలైజేషన్ బ్రోచర్ ను సీఐ విడుదల చేసారు.అనంతరం సీఐ మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యం పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం అభినందననీయమన్నారు.గత విద్యా సంవత్సరం సాయి ఎక్సలెంట్ పాఠశాలలో అభ్యసించిన విద్యార్థులు 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం సంతోషకరమన్నారు.డిజిటలైజేషన్ క్లాసులు నిర్వహించడం ద్వారా విద్యార్థులను సాంకేతికత నైపుణ్యం పెంచవచ్చుని సీఐ పేర్కొన్నారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ (కె పి) మాట్లాడుతూ గ్రామాల్లోని పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే తమ లక్ష్యమని సదుద్దేశంతో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో డిజిటలైజేషన్ క్లాసులను ప్రారంభించడం జరిగిందని,2026 - 2027 విద్యా సంవత్సరానికి ముందుకు అడుగులు వేసే కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.డిజిటలైజేషన్ బ్రోచర్ లను విడుదల చేసేందుకు అతిథిగా విచ్చేసిన సిఐ శ్రీ లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు శాలువాకప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా సెక్రటరీ,సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో,విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ నరసింహారావు,సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన నాగలక్ష్మి,జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నభీన, భవాని, సత్యవతి ,రమేష్, ఉదయభాను, పావని,సరిత ,కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, సునంద, హైమావతి,శాంతమ్మ,భాస్కర్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )- శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ అశ్వేశ్వర స్వామివారి దేవాలయంలో శ్రీ స్వామివారి ప్రతిష్ట జరిగి సంవత్సర కాలము పూర్తి అయినందున





ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకములు ఇతర పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా గనపతి పూజ, పుణ్యహవాచనం, పచగవ్యప్రాశన, సంపోక్షణ, మహాన్యాపూర్వక ఏకదశ రుద్రాభిషేకము, మంటపారాధన, వినగ్రహలు, మూలమంత్రహోమములు, రుద్రహోమమం, పంచ సూక్త హోమములు, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు అన్నప్రసాదమును స్వీకరించారు . ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు , భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు,

**- నేడు దేవాలయంలో చండీహోమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" , ఆదివారం రోజున జరుపబడును. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొనే భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవాలి. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, అడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6308408458 ల వారిని సంప్రదించగలరని దేవాలయ ఈ ఓ పేర్కొన్నారు ..

# ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో నక్వీ కు ఘన సన్మానం

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- హెడ్ ఆఫీస్ కార్పొరేట్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ పొందుతున్న ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ నక్వీ సింగరేణి సంస్థలో సుదీర్ఘంగా 41 సం:రాలు సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ఐఎన్టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షులు త్యాగరాజు, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు పితంబర్రావు పాల్గొని ఘనంగా సన్మానం చేయటం జరిగింది .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నక్వి కొత్తగూడెం ఏరియాలో వివిధ డిపార్ట్మెంట్ లలో పని చేసి తదుపరి కార్పొరేట్ నందు పదవి విరమణ పొందారు. వారు రిటైర్మెంట్ లైఫ్ ని కుటుంబ సభ్యులతో పాటు , ఐఎన్టీయూసి యూనియన్ కు సహకారం అందించాలని, వారు అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ వారికి ఐఎన్టియుసి యూనియన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు . , ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు కొమురయ్య, సురేందర్, సంజీత్, లలిత లక్ష్మి, జక్కుల సత్యనారాయణ, ఈశ్వర్ రావు, మిత్రుడు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

